## సింగరేణి కార్మికులకు 32శాతం లాభాల వాటా




మాట్లాడుతున్న పూకంటి ప్రభాకర్‌రావు

మణుగూరు టౌన్, అక్టోబర్18: సింగరేణి కార్మికులకు ప్రకటించిన లాభాల వాటాను ఎన్నికల కోడ్ వల్ల నిలిపివేయడంతో టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి కార్మికులకు ఈ నెల 21న ప్రోత్సాహక లాభాల వాటాను 32 శాతం కార్మికులకు అందిచడంలో కీలక పాత్ర పోషించారని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు పూకంటి ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మణుగూరు సింగరేణి ఏరియాలోని కేసీహెచ్‌పీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నుంచి సింగరేణికి గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. కార్మికులకు లాభాల వాటా అందించేందుకు కృషి చేసిన కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు ఇంతియాజ్, విద్యాసాగర్, జీ సుధాకర్, బీ రవి, సాంబ, సీహెచ్ సుధాకర్, శ్రీహరి బాబు, జీ రవి, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# 'రేగా' గెలుపు కోసం ఇంటింటి ప్రచారం





బూర్గంపహాడ్: ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు, సారపాక: కరపత్రాలు పంచుతున్న నాయకులు

బూర్గంపహాడ్, అక్టోబర్ 20: ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపు కోరుతూ బూర్గంపహాడ్ లోని పలు కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, నియోజకవర్గంలో రేగా చేస్తున్న అభివృద్ధిని, తాజాగా బీఆర్ఎస్ మేనిఫెస్టోలో అంశాలను ప్రజలకు వివరించి రేగాను మూడోసారి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొలుత ఇంటింటికెళ్లి బీఆర్ఎస్ వాల్‌పోస్టర్లను అంటించి ఓటర్లకు పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు భూపెల్లి నర్సింహారావు, జక్కం సర్వేశ్వరరావు, సోహెల్‌పాషా, సాబీర్‌పాషా, సాదిక్‌పాషా, షౌకత్‌అలీ, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, కుమ్మరిపల్లి నాగరాజు పాల్గొన్నారు.

**సారపాకలో..**

సారపాక, అక్టోబర్ 20: తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో చేపట్టిన అభివృద్ధిని, పథకాలను చూసి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావును గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సారపాకతో పాటు తాళ్లగొమ్మూరు, పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకుని ఇంటింటికి వాల్ పోస్టర్లు అంటించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని అంశాలతో పాటు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ రేగాను హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తెచ్చేలా మద్ధతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, కొనకంచి శ్రీను, యూత్ నాయకులు చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, చుక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, అంజి, ముత్యాల సాగర్, సృజన్, జినుగు దాస్, పంగి సురేశ్, గొడ్ల రాజు, జుబేర్, కందుకూరి నరేశ్, నర్సయ్య, వీరన్న, యాకూబ్‌పాషా, కోటమర్తి వెంకటేశ్వర్లు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు

సారపాక, అక్టోబర్ 20: సారపాకతో పాటు మండలంలోని ఇరవెండి, మోతే పట్టీనగర్, కోయగూడెం, తాళ్లగొమ్మూరు, సాకేతపురి వర్తకసంఘం, బసప్పక్యాంప్, ముత్యాలమ్మపేట మండపాల వద్ద అమ్మవార్లను సరస్వతీదేవి అవతారంలో అలంకరించగా భక్తులు అమ్మవార్లను దర్శించి పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. నవగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో నవగ్రహ విగ్రహాలకు భక్తులు జలాభిషేకం నిర్వహించారు.

**అమ్మవారికి ప్రత్యేక పూజలు**

మణుగూరు టౌన్, అక్టోబర్ 18: పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్, బీటీపీఎస్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు, అర్చనలు చేశారు. భక్తులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బెస్ట్ రైటర్‌గా శ్రీనివాస్



ఎస్పీ వినీత్ నుంచి బెస్ట్ రైటర్ అవార్డు అందుకుంటున్న శ్రీనివాసరావు

ఆళ్లపల్లి, అక్టోబర్ 20: ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ బెస్ట్ రైటర్‌గా ఎంపికైన ముత్తమాల శ్రీనివాసరావు శుక్రవారం ఎస్పీ డాక్టర్ వినీత్‌జీ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. స్టేషన్ రైటప్ వర్టిక్‌లో వివిధ కేసులపై స్పష్టంగా వివరించడంలో బెస్ట్ రైటర్‌గా ఎంపికయ్యారు. శ్రీనివాసరావును డీఎస్పీ రమాణామూర్తి, టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి, ఆళ్లపల్లి ఎస్సై రతీశ్, పోలీస్ సిబ్బంది అభినందించారు.

## మణుగూరులో రూ. ఆరు లక్షలు స్వాధీనం



పట్టుబడిన నగదుతో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

మణుగూరు టౌన్, అక్టోబర్ 20: పట్టణంలోని వేణు రెస్టారెంట్ వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ ఒక్క వ్యక్తి వద్ద నుంచి శుక్రవారం రూ.ఆరు లక్షలు స్వాధీనం చేసుకున్నారు. అతని వద్ద నగదుకు సంబంధించి ఎటువంటి పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేశామని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి నరేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆళ్లపల్లిలో రూ.5.50 లక్షల నగదు పట్టివేత

ఆళ్లపల్లి, అక్టోబర్ 20: మండలంలోని అనంతోగు పంచాయతీ కాచనపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై రతీస్ శుక్రవారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా కర్నెగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద రూ.5.50 లక్షలు ఉండడంతో స్వాధీనం చేసుకున్నారు. అట్టి నగదును మండల మేజిస్ట్రేట్ తహసీల్దార్ కార్యాలయానికి అప్పగిస్తామని, 24 గంటల్లో సరైన పత్రాలు చుపించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్లెయింగ్ స్కాడ్ టీం వై శ్రీనివాసరావు, వీ వెంకటేశ్వర్లు, అనంతోగు సర్పంచ్ సమ్మక్క పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

సారపాక, అక్టోబర్ 20: కొన్ని రోజులుగా మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుండడంతో అధికారులు ఎట్టకేలకు స్పందించారు. సారపాక గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు బ్రిడ్జి కింద ఇసుక రవాణాను అడ్డుకునేందుకు జేసీబీతో కందకాలు తవ్వించారు. మండలంలో ఇసుక రవాణా జోరుగా సాగుతుందని ప్రజలు ఆరోపణలు చేయడంతో రెవెన్యూ, పోలీసు, మైనింగ్‌శాఖ అధికారులు శుక్రవారం ఇసుక రవాణా జరుగుతుందన్న ప్రదేశాలకు వెళ్లి కందకాలు తవ్వించి ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజారావు, ఆర్ఐ ముత్తయ్య, మైనింగ్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షహనాజ్‌బేగంకు సావిత్రిబాపూలే అవార్డు



జ్యోతిబాపూలే అవార్డు అందుకుంటున్న షహనాజ్‌బేగం

అశ్వాపురం, అక్టోబర్ 20: మండల కేంద్రంలోని ఆరీఫారోష్ని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షహనాజ్‌బేగం న్యూఢిల్లీలో జరిగిన ఆలిండియా బహుజన రైటర్స్ నాల్గోవ నేషనల్ కాన్ఫరెన్స్‌లో శుక్రవారం బహుజన సాహితీ అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యూసుబ్రహ్మణ్యం, సోషల్ వెల్ఫేర్ కేంద్ర మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్‌జీ చేతులమీదుగా సావిత్రిబా పూలే అవార్డు అందుకున్నారు. 27 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది డెలిగేట్స్ ఈ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డులను అందజేస్తామన్నారు. ఈ ఏడాది స్వచ్ఛంద సంస్థ నుంచి షహనాజ్‌బేగంకు అందజేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మనవీర్‌సింగ్ పర్చా నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం విజయలలిత, రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## 25 రోజుల్లోనే రైతుబీమా జమ

బూర్గంపహాడ్, అక్టోబర్ 20: మండలంలోని మోరంపల్లిబంజర్ గ్రామానికి చెందిన శెనగ చిట్టిబాబు అనే రైతు గత నెల 24న అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతిచెందిన 25 రోజుల్లోనే రైతుకు నామినీగా ఉన్న తులసి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం రూ.5లక్షలు బీమా సొమ్ము జమచేసింది. తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ రైతు కుటుంబాలను ఆదుకునే దిశగా రైతుబీమాను ప్రవేశపెట్టి రైతు కుటుంబానికి ఎంతో చేదోడుగా నిలిచింది. రైతుబీమాతో రూ.5లక్షలు బ్యాంకు ఖాతాలో జమచేయడంతో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటామని మృతుని భార్య తులసి కుమారుడు, కుటుంబ సభ్యులు తెలిపారు.

## రైతులకు వ్యవసాయంపై శిక్షణ

గుండాల, అక్టోబర్ 20: ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ఎవర్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు నాబార్డ్ ఆర్థిక సహకారంతో రైతులకు అవగాహన, శిక్షణను శుక్రవారం మండలంలోని సాయనపల్లి గ్రామంలో నిర్వహించారు. శిక్షణలో మొబైల్ అగ్రి సపోర్ట్ సర్వీసెస్ సేవలను అందించే వ్యాన్‌ను రైతులకు ప్రదర్శించారు. 150 మంది రైతులు, 80 మంది మహిళ రైతులకు ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షల ఆవశ్యకత, వాతావరణ సంబంధిత సమాచార విస్తరణ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు శాస్త్రవేత్తలతో చర్చించడం, వ్యవసాయంలో డ్రోన్ పద్ధతి వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఈఈఐ హైద్రాబాద్ డాక్టర్ ఎం జగన్ మోహన్‌రెడ్డి, ఈఈఐ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీష, ఈఈఈఐపీఎల్ డాక్టర్ ప్రసాద్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ విస్తరణ అధికారి (డీఏవో) అభిమన్యుడు, ఏడీఏ తాతారావు, డీహెచ్‌వో మరియన్న, పశుసంవర్ధక శాఖ ఏడీ గోపాల కృష్ణమూర్తి, డీజీఎం నాబార్డ్ డాక్టర్ సుజిత్ కుమార్, ఎల్‌డీఎం శ్రీరామ్ రెడ్డి, పీసీ లక్ష్మీనారాయణమ్మ, ఎక్స్‌టెన్సియల్ శాస్త్రవేత్త డాక్టర్ నవీన్, ఏవో అశోక్, ఏఈవో లెనిన్, రైతులు, ప్రైవేట్ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

## పోలీసుల ముందస్తు తనిఖీలు

కరకగూడెం,అక్టోబర్ 20: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల వ్యాప్తంగా పోలీసులు శుక్రవారం ముందస్తు తనిఖీలు చేపట్టారు. బీడీ టీం సహాయంతో రహదారులకు ఇరువైపులా ఉన్న కల్వర్టులను బాంబ్ డిస్పోజల్ పరికరాలతో తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో ఉండే పోలీసులు, వాహనాలు, టార్గెట్ వ్యక్తులను ఎటువంటి మావోయిస్టు కార్యకలాపాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా చర్యలు చేపట్టారు. ఈ తనిఖీలు ఎన్నికలు ముగిసే వరకు ప్రతిరోజు ఉంటాయని ఎస్సై రాజారామ్ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

సారపాక, అక్టోబర్ 20: ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో సకల సౌకర్యాలు కల్పించాలని ఏఆర్‌వో, తహసీల్దార్ కొండపల్లి రాజారావు అన్నారు. శుక్రవారం సాయంత్రం సారపాకలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సెయింట్ థెరిస్సా పాఠశాల, గ్రామ పంచాయతీ కార్యాలయం, తాళ్లగొమ్మూరు రైతువేదిక తదితర పోలింగ్ కేంద్రాలను సెక్టోరియల్ అధికారి, ఎంపీడీవో వివేక్‌రామ్, ఆర్ఐ ముత్తయ్యతో కలిసి పరిశీలించారు. ఎస్సై రాజ్‌కుమార్ మండలంలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్‌లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంటు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు, వృద్ధులకు ర్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు.

## అస్వస్థతకు గురై రైతు మృతి

గుండాల, అక్టోబర్ 20: చేను పనికి వెళ్లి అక్కడే అస్వస్థకు గురైన రైతు చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. దొంగతోగు గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త పూనెం అనంత లక్ష్మి భర్త, పూనెం బాబురావు (55) గురువారం తన మొక్కజొన్న చేనుకు కాపలా కోసం వెళ్ళాడు. సాయంత్రానికి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుమారుడు చేనువద్దకు వెళ్ళి చూడగా చేనులో అక్కడే స్పృహ తప్పి పడిపోయి ఉన్నాడు. వెంటనే కుటుంబీకులు గుండాల పీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. అనంతరం పోస్టుమర్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అశ్వాపురంలో రూ.లక్ష స్వాధీనం

అశ్వాపురం, అక్టోబర్ 20: ఎన్నికల కోడ్ నేపథ్యంలో అశ్వాపురం సీఐ రవీందర్ ఆదేశాల మేరకు ఎస్సై సురేశ్ శుక్రవారం బస్టాండ్ సెంటర్ వద్ద మణుగూరు నుంచి కొత్తగూడెం వెళుతున్న కారును తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలు, అనుమతులు లేకుండా రూ.లక్ష నగదు తరలిస్తుండగా పట్టుకున్నారు. పట్టుకున్న నగదును బూర్గంపహాడ్, అశ్వాపురం స్పెషల్ స్క్వాడ్ ఆర్ఐ రాంనరేశ్ పంచనామా నిర్వహించి సీజ్ చేశారు. కార్యక్రమంలో స్పెషల్ స్క్వాడ్ ఏఎస్సై సత్యనారాయణ, హెడ్‌కానిస్టేబుల్ రవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల దొంగ అరెస్ట్

మణుగూరు టౌన్, అక్టోబర్ 20: మణుగూరులో పలు వాహనాలను దొంగిలించిన దొంగను శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మణుగూరు సీఐ రమాకాంత్ తెలిపిన వివరాలు ప్రకారం.. డీఎస్పీ ఆదేశాల మేరకు హనుమాన్ టెంపుల్ వద్ద వాహన తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి ని వాహనానికి సంబంధించిన పత్రాలు అడుగగా లేవని పొంతన లేని సమాధానం చెప్పడంతో అనుమానం వచ్చి విచారించారు. వాహనాలు దొంగిలించి అమ్ముతున్న విషయం తెలిసింది. దొంగను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మణుగూరు ఎస్సైలు రాజేశ్, శ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటమ్మ కుటుంబ సభ్యులకు రేగా పరామర్శ

మణుగూరు టౌన్, అక్టోబర్ 18: పట్టణంలోని చిక్కుడుగుంటకు చెందిన వెంకటమ్మ ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు శుక్రవారం వెంకటమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నా యకులు పోశం నర్సింహారావు, రమేశ్ ఉన్నారు.